

హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేవనార్ ఫౌండేషన్‌కు రూ.51 లక్షల విరాళం చెక్‌ను అందజేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి. దీంతోపాటు 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్లాంటేషన్ డ్రైవ్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఈ ఏడాది 18 లక్షల మొక్కలను నాటనున్నారు.

బాబ్బాబు కొనండయ్యా..

హిందుస్థాన్ జింక్ వాటా విక్రయానికి దేశ, విదేశాల్లో రోడ్‌షోలు చేస్తున్న మోదీ సర్కారు

- 1966లో ఏర్పాటైన హిందుస్థాన్ జింక్‌లిమిటెడ్.. జింక్, లెడ్, వెండి, కాడ్మియంలను ఉత్పత్తి చేస్తున్నది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ దీని ప్రధాన కేంద్రం.
- హిందుస్థాన్ జింక్.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ జింక్ ఉత్పత్తిదారు. వెండి ఉత్పత్తిలోనూ మూడో స్థానంలో ఉన్నది.
- ప్రధానంగా దేశీయ జింక్ మార్కెట్‌లో 75 శాతానికిపైగా వాటా ఈ సంస్థదే. 40కిపైగా దేశాలకూ ఈ కంపెనీ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఒక్కో షేర్‌కు రూ.19 చొప్పున మొత్తం రూ.8,028.11కోట్ల మధ్యంతర డివిడెండ్‌కు వేదాంత గ్రూప్ అనుమతిచ్చింది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: 'భలే మంచి చౌక బేరము.. ఇది సమయము మించినన్ దొరకదు త్వరంగొనుడు సుజనులారా' అన్నట్టు ప్రభుత్వ రంగ సంస్థల విక్రయానికి, ప్రైవేట్ రంగ కంపెనీల్లో మిగులు వాటాల అమ్మకానికి దేశ, విదేశాల్లో మోదీ సర్కారు చక్కర్లు కొడుతున్నది. ఒకప్పుడు సర్కారీ సంస్థగా, ఇప్పుడు వేదాంత గ్రూప్ కంపెనీగా ఉన్న హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో కేంద్ర ప్రభుత్వానికి 29.5 శాతం వాటా ఉన్నది. దీన్ని అమ్ముకొనేందుకు గత 15 రోజుల్లో ముంబై, లండన్, బోస్టన్, న్యూయార్క్ వంటి ప్రముఖ నగరాల్లో కేంద్రం రోడ్‌షోలు నిర్వహించింది.

మదుపరుల కోసమే..

పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగానే ఈ రోడ్‌షోలు చేపడుతున్నామని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు అన్నారు. ఇన్వెస్టర్లను ఆకట్టుకొనేందుకు, మార్కెట్ పరిస్థితులను అంచనా వేసేందుకూ ఇవి ఉపయోగపడుతాయని చెప్పున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన ఫైనాన్షియల్ హబ్స్‌గా ఉన్న ముంబై, సింగపూర్, హాంకాంగ్, లండన్, బోస్టన్, న్యూయార్క్‌ల్లో ఇప్పటిదాకా రోడ్‌షోలు నిర్వహించామని యునెస్కో గ్లోబల్ జియోపార్క్స్ అండ్ జియోపార్క్స్ ఇన్ ఇండియాపై జరిగిన శిక్షణ-వర్క్‌షాప్ కార్యక్రమానికి హాజరైన ఆయన తెలిపారు. అయితే ఎప్పట్లోగా, ఎంత? వాటాను అమ్ముతారన్న ప్రశ్నకు బదులిస్తూ.. 'ముందు ఈ రోడ్‌షోలు పూర్తవనివ్వండి.. ఆ తర్వాత ఓ నిర్ణయం తీసుకుంటాం' అని అన్నారు. ఇందుకోసం ఓ కమిటీ ఉందని కూడా చెప్పారు.

లాభాల్లో ఉన్నా..

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణే లక్ష్యంగా ముందుకెళ్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారు.. లాభనష్టాలతో సంబంధం లేకుండా అన్నింటినీ అమ్మేయాలనే చూస్తున్నది. నిజానికి ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో హిందుస్థాన్ జింక్ నికర లాభం గతంతో పోల్చితే 19.4 శాతం పెరిగింది. రూ.2,345 కోట్లుగా ఉన్నది. ఆదాయం కూడా రూ.7,564 కోట్ల నుంచి రూ.8,398 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ మిగులు వాటాలను వదిలించుకోవడానికే పెద్దపీట వేస్తుండటం గమనార్హం. ఇక గతంలో ప్రతిపాదించిన మూడు వర్టికల్స్‌కు బదులుగా రెండు వర్టికల్స్‌లోకే కంపెనీని విభజించాలన్న ప్రతిపాదనపై ప్రభుత్వంతో తాజాగా చర్చలు జరిపినట్టు సంస్థ సీఈవో అరుణ్ మిశ్రా తెలిపారు. హిందుస్థాన్ జింక్‌ను వేర్వేరు సంస్థలుగా విభజించాలన్న పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ఆపేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజా సంప్రదింపులు సానుకూలంగా జరిగినట్టు మిశ్రా చెప్పున్నారు. సంస్థలో మెజారిటీ వాటా వేదాంతదే అయినప్పటికీ వ్యాపార కార్యకలాపాల పునర్నిర్మాణానికి తమ ఆమోదం ఉండాలంటూ గనుల మంత్రిత్వ శాఖ హుకుం జారీ చేసింది. అందుకే కేంద్రంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. కాగా, హిందుస్థాన్ జింక్‌లో మిగులు వాటాను ఓపెన్ మార్కెట్‌లో ఉపసంహరించుకోవచ్చని 2021లో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి అనుమతిచ్చింది. దీంతో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా వాటాల అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్టు కేంద్రం గతంలోనే ప్రకటించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నది.

జియో సరికొత్త ప్లాన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 98 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ 5జీ డాటా, కాలింగ్‌తో కూడిన రూ.999 ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీర్ఘకాలికంగా డాటా, కాలింగ్‌ను కోరుకుంటున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ నయా ప్లాన్‌ను తీసుకొచ్చింది సంస్థ. ఈ ప్లాన్ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లు వర్తించనున్నది. దీంతోపాటు రోజుకు 100 ఎస్ఎంఎస్, దేశవ్యాప్తంగా రోమింగ్ ఫ్రీ, జియో క్లౌడ్, జియో సినిమా, జియో టీవీలను ఉచితంగా అందిస్తున్నది.

హైదరాబాద్‌లో ఆస్టర్ నూతన దవాఖాన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్..హైదరాబాద్‌లో మరో దవాఖానని నెలకొల్పడానికి సిద్ధమైంది. ఇప్పటికే అమీర్‌పేట్‌లో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న సంస్థ తాజాగా ఇక్కడే రూ.220 కోట్లతో నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. 300 పడకలతో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రిలో అన్ని వయసుల పిల్లలు, మహిళలకు హెల్త్‌కేర్ సేవలు అందించనున్నట్లు తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఈ ఆసుపత్రి అందుబాటులోకి రానున్నట్లు ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ఫౌండర్, చైర్మన్ ఆజాద్ మూపెన్ తెలిపారు.

బీడీఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) డైరెక్టర్ (టెక్నికల్)గా డీవీ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రక్షణ రంగంలో 3 దశాబ్దాలకుపైగా అనుభవం ఉంది. అంతకుముందు ఆయన బీడీఎల్‌లో అర్‌అండ్‌డీ జీఎంగా పనిచేశారు. బీడీఎల్‌లో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ విభాగాన్ని స్థాపించడంలో శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించారు. కాకతీయ వర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో బీటెక్, జేఎన్‌టీయూ నుంచి డిజిటల్ సిస్టమ్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశారు. తదనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ చేశారు.

Tenders are invited to lay internal 2 km CC roads without material at Ramky Pearl, HMT Sathavahana Nagar, Kukatpally.
Interested parties may contact @ **77290 02320,** or **rpowa.ec@gmail.com** for work details, quotation format.
Last date to submit the quotations: **29-Sep-2024, 5 PM IST**

ఆభరణాల ఎగుమతులు డౌన్

ముంబై, సెప్టెంబర్ 23: ఆభరణాల ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పడిపోవడంతో గత నెలకుగాను 2.01 బిలియన్ డాలర్ల విలువైన జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ ఎగుమతి అయ్యాయని రత్నాల అభరణాల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ఎగుమతైన 2.47 బిలియన్ డాలర్లతో పోలిస్తే 18.79 శాతం తగ్గినట్లు పేర్కొంది.

85 వేల దిశగా సెన్సెక్స్

మరో 384 పాయింట్లు పెరిగిన సూచీ

ముంబై, సెప్టెంబర్ 23: దేశీయ స్టాక్ మార్కెట్లు మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను భవిష్యత్తులోనూ తగ్గించే అవకాశాలుండటం, ఆసియా మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సెన్సెక్స్ మరో మైలురాయి 85 వేల స్థాయికి చేరువైంది. ఎనర్జీ, బ్యాంకింగ్, వాహన రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు గ్లోబల్ మార్కెట్లు లాభాల్లో ముగియడం కలిసొచ్చింది. ఇంట్రాడేలో 85 వేల చేరవకు 84,980 వద్దకు చేరుకున్న 30 షేర్ల ఇండెక్స్ సూచీ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 384.30 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 84,928.61 స్థాయి వద్ద ముగిసింది. సూచీలకు ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. మరో సూచీ నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 26 వేలకు చేరువైంది. చివరకు 148.10 పాయింట్లు ఎగబాకి రికార్డు స్థాయి 25,939.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఫెడ్ వడ్డీరేట్లను మరోసారి తగ్గించే అవకాశాలుండటం సూచీలకు దన్నుగా నిలిచాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

టాప్ గెయినర్‌గా మహీంద్రా

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా షేరు టాప్ గెయినర్‌గా నిలిచింది. కంపెనీ షేరు ధర 3.29 శాతం ఎగబాకింది. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ కూడా 2.55 శాతం ఎగబాకగా, భారతీ ఎయిర్‌టెల్ 2.25 శాతం, కొటక్ బ్యాంక్ 1.71 శాతం లాభపడ్డాయి. వీటితోపాటు బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యూఎల్ లాభపడంతో సూచీలు రికార్డు స్థాయికి చేరువవడానికి దోహదపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ అత్యధికంగా 2.23 శాతం లాభపడగా, రియల్టీ 2.07 శాతం, టెలికం, ఎనర్జీ, ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్, యుటిలిటీ రంగ షేర్లు లాభాల్లో ముగియగా..కేవలం ఐటీ రంగ షేర్లు నష్టపోయాయి.

మూడు రోజుల్లో 8.30 లక్షల కోట్లు

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పుంజుకుంటుండటంతో గత 3 రోజుల్లో మదుపరుల సంపద రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగింది. దీంతో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.4,76,03,923.17 కోట్లకు చేరింది.

రూ.1.8 లక్షల కోట్ల నష్టం

గత 3 ఏండ్లలో ఎఫ్‌అండ్‌వోల్లో కోటికిపైగా ట్రేడర్లకు దెబ్బ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: 'హై-రిస్క్ హై-రివార్డ్' గేమ్‌గా పేరున్న ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌అండ్‌వో) ట్రేడింగ్‌లో నష్టపుటేరులు పారుతున్నాయి. 2021-22 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఎఫ్‌అండ్‌వో సెగ్మెంట్‌లో 1.13 కోట్ల రిటైల్ ట్రేడర్లు రూ.1.81 లక్షల కోట్లు కోల్పోయారు మరి. ఈ మూడేండ్లలో ఒక్కో ఇండివీడ్యువల్ ట్రేడర్‌కు సగటున దాదాపు రూ.2 లక్షల (లావాదేవీ ఖర్చులతోసహా) నష్టం వాటిల్లింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) విషయానికే వస్తే.. 73 లక్షల మందికి సగటున రూ.1.2 లక్షల లాస్ వచ్చింది. ఇదంతా కలిపితే రూ.75,000 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ విడుదల చేసిన ఓ అధ్యయనం తెలిపింది. కాగా, ఈ సెగ్మెంట్‌లో కేవలం 7.2 శాతం మందే లాభపడ్డారు. ఒక్కో మదుపరి సగటు లాభం రూ.3 లక్షలుగా ఉన్నది. ఎఫ్‌అండ్‌వో కాంట్రాక్టుల్లో రిటైల్ ఇన్వెస్టర్లు చురుగ్గా పాల్గొంటుండటంపట్ల సెబీ తరచూ ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

అన్మోల్ అంబానీపై కోటి జరిమానా

అనిల్ అంబానీ కుమారుడు అన్మోల్ అంబానీపై సెబీ కోటి రూపాయల జరిమానా వేసింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కేసులో కార్పొరేట్ రుణాలను ఆమోదించేటప్పుడు అశ్రద్ధ వహించారని, నిబంధనల్ని పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ ఫైన్ విధించింది. అలాగే రిలయన్స్ హౌజింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పైనా రూ.15 లక్షల జరిమానా వేస్తూ సెబీ నిర్ణయం తీసుకున్నది. ఈ ఇరువురు 45 రోజుల్లోగా ఈ జరిమానాలను చెల్లించాలని కూడా ఆదేశించింది. గత నెల అనిల్‌పైనా రూ.25 కోట్ల జరిమానా పడ్డది తెలిసిందే. కాగా, బ్రైట్‌కామ్ గ్రూప్‌పై సెబీ రూ. 8 లక్షల జరిమానా విధించింది.

మాజీ ఐజీ శంకర్‌రావు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): విశ్రాంత ఐపీఎస్ అధికారి బొమ్మకంటి శంకర్‌రావు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐజీ స్థాయిలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. 80 ఏండ్లపాటు తన జీవితాన్ని ఉత్సాహంగా గడిపిన ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడువడంతో పలువురు ప్రముఖులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.

నెయ్యి సరఫరాదారుకు షాక్

నోటీసులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

- 4 కంపెనీల నమూనాల సేకరణ
- ఒక కంపెనీ నెయ్యిలో కల్తీ గుర్తింపు
- కల్తీకి చంద్రబాబుదే బాధ్యత: మాజీ మంత్రి శ్రీకాంత్‌రెడ్డి
- తప్ప జరిగితే సర్వనాశనమవుతాం: భూమన ప్రమాణం
- సుప్రీంలో వైవీ సుబ్బారెడ్డి పిటిషన్
- లడ్డూపై అనుమానాలొద్దు : టీటీడీ

హైదరాబాద్/ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. టీటీడీకి నెయ్యిని సరఫరా చేసిన నాలుగు కంపెనీల నమూనాలు వచ్చాయని, వీటిలో ఓ కంపెనీ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీని గుర్తించినట్టు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే చెప్పారు. తిరుపతి లడ్డు ప్రసాదం అంశాన్ని రాజకీయంగా వాడుకునే అధ్వానస్థితిలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని వైఎస్ఆర్‌సీపీ నేత, మాజీ మంత్రి శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూలైలో వచ్చిన నివేదికను చంద్రబాబు సెప్టెంబర్‌లో తన పార్టీ కార్యాలయంలో పెట్టి వివాదాన్ని రాజేశారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాకే నెయ్యి పంపిణీ జరిగిందని, దానికి బాధ్యత చంద్రబాబే వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు తిరుమల లడ్డూ విషయంలో తప్పు జరిగి ఉంటే సర్వనాశనం అయిపోతామని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సోమవారం తిరుమలలో ప్రమాణం చేశారు. తిరుమల లడ్డు వివాదంపై సుప్రీంకోర్టులో టీటీడీ మాజీ చైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. మరోవైపు తిరుపతి లడ్డూ విషయంలో కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తునకు ఆదేశించాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

లడ్డూపై అనుమానాలొద్దు: టీటీడీ

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సంప్రోక్షణ చర్యల్లో భాగంగా దోష నివారణ ఆలయ యాగశాలలో శాంతి హోమం, లడ్డూపోటు, విక్రయశాలలో పూర్ణాహుతి నిర్వహించినట్టు టీటీడీ ఈవో శ్యామలరావు సోమవారం వెల్లడించారు. పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని, భక్తులెవరూ ఆందోళన చెందవద్దని ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశామని, లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దని చెప్పారు.

పౌర సేవకులు సమాజ గేమ్ చేంజర్స్

- రక్షణ శాఖ ఏడీ వివేకానంద
- రాష్ట్ర, కేంద్ర పబ్లిక్ సర్వీస్ పరీక్ష సాధనపై అవగాహన సదస్సు
- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఏడీ వివేకానంద

మేడ్చల్, సెప్టెంబరు 23: పౌర సేవకులు సమాజ గేమ్ చేంజర్స్ అని రక్షణ మంత్రిత్వ శాఖ ఏడీ వివేకానంద పేర్కొన్నారు. మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర, కేంద్ర పబ్లిక్ సర్వీస్ పరీక్ష సాధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సివిల్ సర్వీసెస్‌లోకి రావడం అంటే ఒక్క ఉద్యోగ భద్రతనే కాదు సమాజ హితం కోసం మార్పు కూడా తీసుకురావచ్చని తెలిపారు. రెఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ రమణ ముప్పాల మాట్లాడుతూ.. యూపీఎస్సీ ప్రకటన ప్రతి ఏడాది వస్తుందని, ఒక్క అభ్యర్థి ఆరుసార్లు పరీక్షకు హాజరు కావచ్చని వెల్లడించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. ఇలాంటి సదస్సులతో విద్యార్థులు వ్యక్తిగతంగా, వృత్తి పరంగా అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ హెడ్ డాక్టర్ శ్రీకాంత్, నమస్తే తెలంగాణ సర్క్యులేషన్ మేనేజర్ గణేశ్, అసిస్టెంట్ మేనేజర్ కేఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పాలనలో సివిల్ సర్వెంట్లు కీలకం

- హెచ్ఆర్‌డీ డీజీ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశాంక్
- హెచ్ఆర్‌డీ ఫౌండేషన్ కోర్సు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తేతెలంగాణ): ప్రభుత్వ పాలనలో సివిల్ సర్వెంట్ల పాత్ర కీలకమని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశాంక్ గోయల్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సివిల్ సర్వెంట్ల కోసం రూపొందించిన ఫౌండేషన్ కోర్సును ప్రారంభించి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్, బిగ్‌డేటా లాంటి ఆధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకొని మెరుగైన సేవలందించాలని సూచించారు. హెచ్ఆర్డీ రూపొందించిన ఫౌండేషన్ కోర్సు పాలనా తీరు మెరుగు పరుచుకోవడం, టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. డాక్టర్ మాధవి రావుల పాటి కోర్సులోని అంశాలను వివరించారు. ఐఆర్ఎస్ అధికారి, ఎల్‌బీఎన్ఎన్ఏఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఆకాంక్ష కులశ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రావు అరెస్టుకు ఇంటర్‌పోల్ చర్యలు

- ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెల్లడి
- ఫోన్ల ట్యాపింగ్ కేసులో మెమో దాఖలు

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతోపాటు మరో నిందితుడు, ఓ మీడియా సంస్థ ప్రతినిధి శ్రావణ్‌కుమార్‌ను అరెస్టు చేసేందుకు ఇంటర్‌పోల్ చర్యలు చేపట్టినట్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి వెల్లడించారు. నిందితుల అరెస్టు కోసం జారీ అయిన వారెంట్ పత్రాలను సీబీఐ ద్వారా ఇప్పటికే ఇంటర్‌పోల్‌కు పంపామని, వారిని త్వరలో అరెస్టు చేసే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. అరెస్టు వారెంట్ల అమలులో జరుగుతున్న జాప్యంపై సోమవారం నాంపల్లి కోర్టులో దాఖలు చేసిన మెమో లో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశా రు. కాగా, ఈ కేసులో రిమాండ్ ఖైదీలుగా కొనసాగుతున్న ప్రణీత్‌రావు, తిరుపతన్న, రాధాకిషన్ రావును సోమవారం జైలు అధికారులు 12వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ కోర్టులో హాజరుపర్చారు. మరో నిందితుడైన అదనపు ఎస్పీ భుజంగరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో భుజంగరావు గైర్హాజరు పిటిషన్, హెల్త్ రిపోర్టులను ఆయన తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. భుజంగరావు బెయిల్ గడువు ఈ నెల 30తో ముగియనుండటంతో అక్టోబర్ 1న ఆయన కోర్టులో హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశించారు.

హీరో మహేశ్‌బాబు రూ. 50 లక్షల విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 23(నమస్తే తెలంగాణ): వరద బాధితుల సహాయార్థం హీరో మహేశ్ బాబు- నమ్రత శిరోద్కర్ దంపతులు రూ. 50 లక్షల విరాళమిచ్చారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సీఎం మహేశ్‌బాబును అభినందించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దమ రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
టెండర్ నోటిఫికేషన్ నెం.Y/C.210/Halt/Notification/2024-25
తేది: 23-10-2024
PUB/094/24

దిగువ తెలిపిన కాలానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన హాల్ట్ ఏజెంట్ ఉద్యోగ నియామకం నిమిత్తం సంబంధిత హాల్ట్ స్టేషన్ గల ఏరియాలో శాశ్వత నివాసితులైన అర్హత గల వ్యక్తుల నుండి సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్-500025 వారు భారత రాష్ట్రపతి తరపున దరఖాస్తులు కోరుతున్నారు. హాల్ట్ ఏజెంట్‌ను నియమించే హాల్ట్ స్టేషన్ల వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర. సం.	హాల్ట్ స్టేషన్/ కోడ్ పేరు	సమీప స్టేషన్	స్టేషన్ల మధ్య గలది	సెక్షన్	కాంట్రాక్ట్ కాలవ్యవధి
1	శ్రీనివాస నగర్ (SHAN)	మాసాయిపేట	మాసాయిపేట నుండి వడియారం	సికింద్రాబాద్-ముద్కేడ్	(5) సంవత్సరాలు
2	అల్వాల్ (ALW)	బొల్లారం	మల్కాజ్‌గిరి నుండి బొల్లారం	సికింద్రాబాద్-ముద్కేడ్	
3	బొల్లారం బజార్ (BOZ)	బొల్లారం	మల్కాజ్‌గిరి నుండి బొల్లారం	సికింద్రాబాద్-ముద్కేడ్	
4	అప్పాయిపల్లి (APMR)	గజ్వేల్	మనోహరాబాద్ నుండి గజ్వేల్	మనోహరాబాద్-సిద్దిపేట	
5	బూర్గుల (BRGL)	బాలానగర్	షాద్‌నగర్ నుండి బాలానగర్	సికింద్రాబాద్-డోన్	
6	నాచారం (NCRM)	మనోహరాబాద్	మనోహరాబాద్ నుండి గజ్వేల్	మనోహరాబాద్-సిద్దిపేట	స్టేషన్లు బ్లాక్ స్టేషన్లుగా ప్రారంభించు వరకు తాత్కాలికం
7	లక్కారం (LKDM)	గజ్వేల్	గజ్వేల్ నుండి సిద్దిపేట	మనోహరాబాద్-సిద్దిపేట	
8	దుద్దెడ (DDDA)	సిద్దిపేట	గజ్వేల్ నుండి సిద్దిపేట	మనోహరాబాద్-సిద్దిపేట	
9	కున్సి (KUSI)	మాగనూర్	మాగనూరు నుండి క్రిష్ణా	దేవరకద్ర-క్రిష్ణా	(5) సంవత్సరాలు
10	దసరా దొడ్డి (DDDI)	మాగనూర్	జక్లయిర్ నుండి మాగనూర్	దేవరకద్ర-క్రిష్ణా	

దరఖాస్తు చేసుకొను విధానం: దరఖాస్తులు అన్ని విధాల పూర్త